# తెలంగాణపై అందరికీ నచ్చే నిర్ణయం

**హైదరాబాద్, న్యూస్‌టుడే:** తెలంగాణపై త్వరలోనే ఒక నిర్ణయం తీసుకుంటామని తెదేపా అధినేత చంద్రబాబు ప్రకటించారు. అందరికీ నచ్చేవిధంగా తమ నిర్ణయం ఉంటుందని పేర్కొన్నారు. చంద్రబాబు శుక్రవారమిక్కడ మహాధర్నా కార్యక్రమంలో ప్రసంగించారు. తెలంగాణకు తాము వ్యతిరేకం కాదని, దీనిపై కోర్ కమిటీ వేశామని, అది నివేదిక ఇస్తుందని, దానిపై చర్చించి తుది నిర్ణయం ప్రకటిస్తామన్నారు. మరోవైపు తెలంగాణ అంశంపై అన్నిప్రాంతాల అభిప్రాయాలు సేకరించిన పార్టీ కోర్ కమిటీ ఈనెల ఆరోతేదీన అధినేత చంద్రబాబుతో సమావేశంకానుంది. ఆ రోజంతా చంద్రబాబు-కమిటీ సభ్యులతో మాట్లాడతారు. అంతర్గతంగా ఒక నిర్ణయం తీసుకుంటారు. అనంతరం ఏడో తేదీన పొలిట్ బ్యూరో సమావేశం నిర్వహించనున్నారు. ఇందులో కోర్‌కమిటీ నివేదికపై చర్చిస్తారు. అందులో వ్యక్తమైన అభిప్రాయాలను బట్టి సమావేశంలోనే తుది నిర్ణయం తీసుకుంటారు.

**నెలాఖరు నాటికి నివేదికలు:** అక్టోబర్ నెలాఖరు నాటికి అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా నివేదికలు ఇవ్వాలని పార్లమెంటరీ పార్టీ ఇంఛార్జులను చంద్రబాబు ఆదేశించారు. ఒక్కో నాయకుడికి రెండేసి పార్లమెంటరీ నియోజకవర్గాలకు ఇంఛార్జిగా బాధ్యతలున్నాయి. దీంతో వాటి పరిధిలోని 14అసెంబ్లీ స్థానాల్లో పరిస్థితి ఎలా ఉంది? ప్రతిపాదిత అభ్యర్థులెవరు? అన్నదానిపై వీరు నివేదిక ఇవ్వాల్సి ఉంటుంది. అవినీతి వ్యతిరేక ఉద్యమం ఒక వైపు నడుస్తుండగానే.. ఇంఛార్జులు కూడా తమ కసరత్తును పూర్తిచేయాలని చంద్రబాబు సూచించారు.